

అవినీతిపై అక్షర సమరం
# మన అంకుశం
సంచలన సాయంకాలం దినపత్రిక

ఎడిటర్ : మచ్చా రామలింగారెడ్డి | సంపుటి : 2 | సంచిక : 234 | బుధవారం 30 ఏప్రిల్ 2025 | పేజీలు : 4 | వెల : 3/-




## కేంద్రంతో మాట్లాడి ఆర్డీటీకి
# ఊపిరి పోస్తాం






### జిల్లా నాయకులకు సీఎం చంద్రబాబు హామీ
### కాల్వ శ్రీనివాసులు నాయకత్వంలో కలిసిన నేతలు
### సీఎంని కలిసి ఎఫ్‌సీఆర్ఏ సమస్యను వివరించిన ఎమ్మెల్యేలు
### కాలువ శ్రీనివాసులు పరిటాల సునీత

**(అంకుశం, ప్రతినిధిఅమరావతి, ఏప్రిల్ 30):**

ఆంధ్రప్రదేశ్ లోని ఉమ్మడిఅనంతపురం జిల్లాలోగత 55 సంవత్సరాలకు పైగా బడుగు బలహీనవర్గాల దళితులు పేద ప్రజల సంక్షేమమే లక్ష్యంగా పనిచేస్తున్న ఆర్డిటి రూరల్ డెవలప్మెంట్ ట్రస్ట్ కు కేంద్ర ప్రభుత్వంతో మాట్లాడి ఎఫ్‌సీఆర్ఏకి సంబంధించి ఎలాంటి సమస్య లేకుండా ఆర్డీటీకి ఊపిరి పోసేలా చర్యలు తీసుకుంటానని సీఎం చంద్రబాబు జిల్లాకు చెందిన ఎమ్మెల్యేలకు హామీ ఇచ్చారు. ఆర్డీటీకి సంబంధించి ఎఫ్.సి.ఆర్.ఏను కేంద్ర ప్రభుత్వం రెన్యూవల్ చేయకపోవడంతో నిధులు ఆగి సంస్థలో పని చేస్తున్న వేలాది మంది ఉద్యోగులు, పేదలకు అందుతున్న సౌకర్యలపై ప్రభుత్వ విప్ కాల్వ శ్రీనివాసులు ఆధ్వర్యంలో ఎమ్మెల్యే పరిటాల సునీత, కళ్యాణదుర్గం ఎమ్మెల్యే అమిలినేని సురేంద్ర, అనంతపురం ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్, శింగనమల ఎమ్మెల్యే బండారు శ్రావణి తదితరులు బుధవారం సీఎం చంద్రబాబును కలిసి సమస్యను వివరించారు. ఆర్డీటీ సంస్థకు నిధులు ఆగడం వలన తలెత్తే ప్రమాదం గురించి వివరించారు. జిల్లాలో విద్య, వైద్యం, క్రీడలు, ఇతర సంక్షేమ, అభివద్ధి కోసం ఆర్డీటీ ఎంతో చేస్తోందని వారు ముఖ్యమంత్రి దష్టికి తీసుకెళ్లారు. చాలా కుటుంబాలు ఆర్డీటీ మీద ఆధారపడ్డారని.. ప్రస్తుతం పేద విద్యార్థులకు కార్పొరేట్ విద్య అందించే పథకం కూడా ఆగిపోతుందన్నారు. మొత్తం అన్ని అంశాలు విన్న ముఖ్యమంత్రి చంద్రబాబు..ఆర్డీటీ గురించి నాకు కూడా - మిగతా2లో




## బాబు ఏడాది పాలనలోనే
# ఇంతటి దారుణాలు

- సింహాచలం బాధిత కుటుంబాన్ని పరామర్శించిన మాజీ సీఎం
- చందనోత్సవం ఎప్పుడు జరుగుతుందో ఈ ప్రభుత్వానికి తెలీదా?
- లక్షల మంది భక్తులు వస్తారని తెలిసి కూడా నిర్లక్ష్యం వహించారు
- కనీస సౌకర్యాలు కూడా లేవని భక్తులు చెబుతున్నారు.
- ముందస్తు ఏర్పాట్లపై ఎందుకు జాగ్రత్తలు తీసుకోలేదు
- మంత్రుల కమిటీ ఏం చేసిందసలు?



**అంకుశం ప్రత్యేక ప్రతినిధి విశాఖపట్నం**

చంద్రబాబు ఏడాది పాలనలోనే దారుణమైన పరిస్థితులు.. అదీ ఆలయాల్లో చూడాల్సి వస్తోందని వైఎస్సార్‌సీపీ అధినేత, మాజీ సీఎం వైఎస్ జగన్ మోహన్‌రెడ్డి అన్నారు. బుధవారం సింహాచలం బాధిత కుటుంబాన్ని పరామర్శించిన అనంతరం ఆయన మీడియాతో మాట్లాడారు. సింహాచలంలో గోడ కూలిపోయి ఏడుగురు చనిపోయారు. ఒకే కుటుంబానికి చెందిన నలుగురు చనిపోయారు. మృతుల కుటుంబాలకు నా ప్రగాఢ సానుభూతి. వైకుంఠ ఏకాదశి నాడు కూడా ఇలాగే చేశారు. నాడు తిరుపతిలో జరిగిన తోపులాటలో ఆరుగురు చనిపోయారు. కనీస సౌకర్యాలు కూడా లేవని భక్తులు చెబుతున్నారు. - మిగతా2లో

## అప్పన్నసన్నిధిలో
# ఏడుగురు భక్తులు మృతి

**అంకుశం ప్రత్యేక ప్రతినిధి విశాఖపట్నం**

సింహాచలం అప్పన్న సన్నిధిలో బుధవారం తెల్లవారుజామున జరిగిన దుర్ఘటనలో ఏడుగురు భక్తులు మృతి చెందారు. వీరిలో సాఫ్ట్‌వేర్ ఇంజినీర్లైన భార్య, భర్తలు ఉన్నారు. బుధవారం అప్పన్న స్వామికి నిర్వహించనున్న చందనోత్సవం సందర్భంగా భక్తులు పెద్ద ఎత్తున తరలివచ్చారు. అయితే భారీ ఎత్తున ఈదురు గాలుల తో కూడిన భారీ వర్షం రావడంతో పైకప్పు కూలి ఏడుగురు మృతి చెందగా పలువురు గాయపడ్డారు. విషయం తెలిసిన వెంటనే సీఎం చంద్రబాబు మంత్రులను, అధికారులను అప్రమత్తం చేసి సహాయక చర్యలు చేపట్టాలని ఆదేశించారు. ఘటనపై ముగ్గురు సభ్యులతో విచారణకు ఆదేశించారు. మృతుల కుటుంబాలకు రూ.25 లక్షలు, క్షతగాత్రులకు రూ.3 లక్షలు -





మిగతా3లో





# యువత సేవాభావం నేర్చుకోవాలి

### అనంత దత్త క్షేత్రం అభివృద్ధి లో భాగస్వాములు కండి
### మానవత్వంతో ఉండాలి.. పహల్గామ్ దాడి దుర్మార్గమైన చర్య
### దత్త పీఠాధిపతి శ్రీ శ్రీ శ్రీ గణపతి సచ్చిదానంద స్వామీజీ





**అంకుశం ప్రతినిధి అనంతపురం ఏప్రిల్ 30**

యువత సేవాస్ఫూర్తిని పెంపొందించుకోవాలని ప్రతి ఒక్కరికి సేవ చేయాలే అన్న మార్గంలో వెళ్లాలని అనంతపురంలోని దత్తక్షేత్రం అభివృద్ధిలో అందరూ భాగస్వాములు కావాలని ప్రతి ఒక్కరూ సేవాస్ఫూర్తిని అలవర్చుకోవాలని మైసూర్ దత్త పీఠాధిపతి శ్రీ శ్రీ శ్రీ గణపతి సచ్చిదానంద స్వామీజీ అన్నారు నేటి యువత సోషల్ మీడియా మోజులో కుటుంబాన్ని సైతం లెక్కచేయడం లేదని చివరకు హెల్మెట్ ధరించాలన్న నిబంధనను కూడా పాటించకపోవడం పట్ల స్వామీజీ ఆవేదన వ్యక్తం చేశారు మన - మిగతా2లో



# యువత సేవాభావం నేర్చుకోవాలి



-మొదటిపేజీ తరువాయి

కోసం మంచి చెప్పిన చేయమన్నా చేసే స్థితిలో నేటి యువత లేదని నిత్యం అనవసర విషయాల్లో కాలక్షేపం చేస్తూ వయసుని వృధా చేసుకుంటున్నారని గణపతి చచ్చిదానంద స్వామీజీ ఆవేదన వ్యక్తం చేశారు తన ప్రయత్నం కొంతమంది నాన్న సేవా మార్గంలో తీసుకెళ్లాలన్నా లక్ష్యంతోనే ప్రపంచవ్యాప్తంగా తిరుగుతూ దత్త క్షేత్రాల్లో యువకులు మంచి మార్గంలో వెళ్లడానికి ప్రయత్నిస్తున్నానని శ్రీ శ్రీ శ్రీగణపతి సచ్చిదానంద స్వామీజీ అన్నారు ఇటీవల భారత దేశంలోని పహల్గా పహల్గాంలో తీవ్రవాదులు చేసిన దాడిని దుర్మార్గమైన చర్యగా తన జీవితంలో ఎప్పుడూ ఇటువంటి సంఘటన చూడలేదని తనకు ఎంతో బాధ కలిగిందని ఇటువంటి సంఘటన జరగకుండా ప్రభుత్వం కఠినంగా వ్యవహరించాలని శ్రీశ్రీశ్రీ గణపతి సచ్చిదానంద స్వామీజీ అన్నారు దేశంలోని ప్రజలందరూ కూడా ఈ సంఘటనను తీవ్రంగా తీసుకోవాలని ప్రభుత్వాలకు అండగా ఉండాలని ప్రజలందరూ ఇటువంటి సమయంలో జాగ్రత్తలు పాటించాలని గణపతి సచ్చిదానంద స్వామీజీ అన్నారు కొత్తగా పెళ్లి చేసుకున్న దంపతులు పహల్గాం కు వెళ్తే కులం పేరుతో తీవ్రవాదులు అడిగి చంపి వేయడాన్ని తాను జీర్ణించుకోలేకపోతున్నానని తన కూడా ఆవేశం వస్తా ఉందని ఇటువంటి సంఘటనని మానవత్వం ఉన్న ప్రతి ఒక్కరు ఆలోచించాలని ఈ సమయంలో దేశం కి అండగా ఉంటూ మనం మన శక్తిని చాటాలని దత్త పీఠాధిపతి శ్రీశ్రీశ్రీ గణపతి సచ్చిదానంద స్వామీజీ అన్నారు బుధవారం ఉదయం అనంతపురం నగరంలోని దత్త పీఠంలో శ్రీ జ్ఞాన సాగర దత్తాంజనేయ పున ప్రతిష్ట మహా కుంభాభిషేకం స్వామీజీ చేతుల మీదుగా ఘనంగా నిర్వహించారు ఈ కార్యక్రమంలో శ్రీశ్రీశ్రీ విజయానంద తీర్థ స్వామీజీ బాల స్వామీజీ పాల్గొని భక్తులను ఉద్దేశించి ప్రసంగించారు దత్త భక్తులందరూ నిత్యం దత్త క్షేత్రాలు అభివృద్ధిలో తమ వంతు బాధ్యతను పోషించాలని దత్త క్షేత్రాలను అభివృద్ధి చేసుకోవాలని దత్త పీఠాధిపతి శ్రీ శ్రీ శ్రీగణపతి సచ్చిదానంద స్వామీజీ పిలుపునిచ్చారు పెద్ద ఎత్తున రాష్ట్రవ్యాప్తంగా ఉన్న దత్త భక్తులు తరలివచ్చారు నిన్న రాత్రి అనంతపురం కు చేరుకున్న స్వామీజీ జయలక్ష్మి పురంలో బస చేశారు ఉదయం 10 గంటలకు అనంతపురంలోని దత్త పీఠం కు చేరుకున్నారు అనంతపురం జిల్లాలో మైసూర్ దత్త పీఠాధిపతి శ్రీ శ్రీ శ్రీ గణపతి సచ్చిదానంద స్వామీజీ నాలుగు రోజుల పాటు పర్యటించనున్నారు జయలక్ష్మి మాత జయంతి ఉత్సవాల్లో మే రెండవ తారీఖున జయలక్ష్మి పురం లో జరగనుంది ఈ కార్యక్రమం కోసం పెద్ద ఎత్తున బొమ్మపర్తి జయలక్ష్మి పురంలో దత్త భక్తులు భారీగా ఏర్పాట్లు చేశారు జయలక్ష్మి పురం లో అనేక అభివృద్ధి కార్యక్రమాలు దత్తపీఠం ఆధ్వర్యంలో నూతనంగా నిర్మించిన వివిధ భవనాలను శ్రీశ్రీశ్రీ గణపతి సచ్చిదానంద స్వామీజీ శ్రీ శ్రీ శ్రీ విజయనంద తీర్థ స్వామీజీ చేతులమీదుగా మూడు రోజులపాటు ప్రారంభోత్సవాలు వైభవంగా జరగనున్నాయి ఈ కార్యక్రమంలో మైసూరు దత్త పీఠం ప్రతినిధులు ప్రసాద్ రమేష్ శ్రీనాథ్ ఇతర ప్రతినిధులు పాల్గొన్నారు అనంతపురం నగరంలో జరిగిన కార్యక్రమంలో దత్త మందిరం ప్రతినిధులుతిరుపాల్రెడ్డి బెంగళూరు శర్మ సూర్యనారాయణ రెడ్డి పెద్ద ఎత్తున వివిధ పార్టీల రాజకీయ నాయకులు ఈ కార్యక్రమంలో పాల్గొని స్వామీజీ ఆశీస్సులు తీసుకున్నారు

నాలుగు రోజులపాటు జయలక్ష్మి పురంలో శ్రీ శ్రీ శ్రీ గణపతి సచ్చిదానంద స్వామీజీ కార్యక్రమాలు

శ్రీ జయలక్ష్మీ మాత జయంతి ఉత్సవములు మరియు శ్రీ లక్ష్మీ నరసింహహస్వామి విగ్రహ ప్రతిష్ట

30-04-2025 సాంఎ స్వాగత సభ, అక్షయ తృతీయ పూజ

01-05-2025 శ్రీ లక్ష్మీనరసింహా స్వామి విగ్రహ ప్రతిష్ట కుంభాభిషేకం

02-05-2025 శ్రీ జయలక్ష్మీ మాత జయంతి ఉత్సవం ఉ? శ్రీ చక్రపూజ, సా? తెప్పోత్సవం

03-05-2025 ఉ? శ్రీ చక్రపూజ

04-05-2025 ఉ? శ్రీ చక్రపూజ, నూతన భవనాల ప్రారంభోత్సవాలు30-04-2025 నుండి 04-05-2025 వరకు జయలక్ష్మిపురం, రాప్తాడు మండలం, అనంతపురము.

# బాబు ఏడాది పాలనలోనే ఇంతటి దారుణాలు

-మొదటిపేజీ తరువాయి

ఆరు రోజుల కిందట గోడ కట్టడం మొదలుపెట్టారు. రెండు రోజుల కిందట పూర్తి చేశారు. పదడుగుల ఎత్తు.. డెబ్బై అడుగుల పొడవుతో గోడ కట్టారు. కనీసం ఎటువంటి టెండర్లు లేకుండా ఈ గోడ పని పూర్తి చేశారు. దాదాపుగా సంవత్సరం అయ్యింది చంద్రబాబు అధికారంలోకి వచ్చి. చందనోత్సవం ఎప్పుడు జరుగుతుందో చంద్రబాబుకి తెలియదా?. జరుగుతుందని తెలిసి కూడా ముందే గోడ కట్టే కార్యక్రమం చేపట్టలేకపోయారు?. ముందస్తు ఏర్పాట్లపై ఎందుకు జాగ్రత్తలు తీసుకోలేదు. మంత్రుల కమిటీ ఏం చేసిందసలు?. కాంక్రీట్ గోడతో కట్టాల్సిన చోట.. ఫ్లైయాష్ ఇటుకలతో నిర్మించారు. కనీసం నాణ్యంగా ఆ గోడను ఎందుకు నిర్మించలేకపోయారు?. వర్షం పడిందని తెలుసు. చందనోత్సవం సందర్భంగా ప్రతీసారి వర్షం పడుతుందని తెలుసు. అయినా రెండు రోజుల కిందట కట్టిన ఆ గోడ పక్కనే క్యూ లైన్ పెట్టారు. చంద్రబాబు ఏడాది పాలనలో దారుణాలు చూడాల్సి వస్తోంది. రాజకీయాల కోసం తిరుమల లడ్డూ ప్రసాదంపై తప్పుడు ప్రచారం చేశారు. తొక్కిసలాట ఘటనలో ఏడుగురిని బలిగొన్నారు. తిరుమల గోశాలలో గోవులు కూడా చనిపోయాయి. కాశినాయన గుడిని బుల్డోజర్లతో కూల్చేశారు. శ్రీకాకుళం జిల్లాలోని శ్రీకూర్మం ఆలయంలో తాబేళ్లు మృతి చెందాయి. అంతకు ముందు గోదావరి పుష్కరాల్లో 29 మందిని బలిగొన్నారు. ఇన్ని జరుగుతున్నా చర్యలు లేవు. ఎందుకంటే అన్నింటిలోనూ చంద్రబాబే దోషి. అందుకే డైవర్షన్ పాలిటిక్స్ చేస్తారు. ఈ ఘటనలోనూ నిందను మాపైకి నెట్టే యత్నం చేశారు. కానీ,



వాళ్ల హయాంలో.. అదీ రెండు రోజుల కిందటే ఆ గోడ కట్టిందని తేలింది. అయినా చంద్రబాబులో ఎక్కడా పశ్చాత్తాపం కనిపించడం లేదు. ప్రభుత్వం అంటే ప్రజలకు భరోసా ఇచ్చేదిగా ఉండాలి. మొక్కుబడిగా రూ.25 లక్షల పరిహారం ప్రకటించారు. జగన్ వస్తున్నాడనే ఈ ప్రకటన చేశారు. ప్రభుత్వం తప్పిదం కాబట్టి పరిహారం పెంచి ఇవ్వాలి. మా ప్రభుత్వంలో ఇలాంటి ప్రమాదాలు జరిగితే.. బాధ్యతగా అధిక పరిహారం చెల్లించాం. ఈ బాధిత కుటుంబాలకు కూడా మా ప్రభుత్వం వచ్చాక ఆ పని తప్పకుండా చేస్తాం" అని వైఎస్ జగన్ ప్రకటించారు. కానీ, బాధ్యులపైనా కఠిన చర్యలు తీసుకుంటేనే ఇలాంటివి పునరావృతం కావని చంద్రబాబుకి వైఎస్ జగన్ హితవు పలికారు.

# కలకలం రేపుతున్న సర్వే

**విజయవాడ :** ఏపీలో కూటమి అధికారంలోకి వచ్చి దాదాపు 11 నెలలు అవుతోంది. ప్రభుత్వం పాలనతో పాటు సంక్షేమ పథకాలపై ఫుల్ ఫోకస్ పెట్టింది. అయితే క్షేత్రస్థాయిలో కొంతమంది ఎమ్మెల్యేల పనితీరుపై తీవ్ర విమర్శలు ఉన్నాయి. దీనిపై ఇప్పటికే సీఎం చంద్రబాబు పలుమార్లు నేరుగా ఎమ్మెల్యేలకు హెచ్చరించారు. పనితీరు మార్చుకోవాలని సూచించారు. అయినా కొంతమంది ఎమ్మెల్యేల పనితీరులో మార్పు రావడం లేదు. తాజాగా విలువడిన ఓ సర్వే ఈ విషయాన్ని చెబుతోంది. గత అసెంబ్లీ ఎన్నికలకు ముందు ఈసారి కూటమి కచ్చితంగా ఘనవిజయం సాధిస్తుందని చెప్పిన సర్వే నిపుణుల్లో ప్రవీణ్ పుల్లట ఒకరు. ఆయన చెప్పిన అంచనాలు ఎన్నికల్లో దాదాపు నిజమయ్యాయి. దీంతో కూటమి ఘనవిజయం సాధించింది. అయితే ఇప్పుడు అదే ప్రవీణ్ పుల్లట కూటమి ప్రభుత్వంలో ఎమ్మెల్యేల పనితీరుపై సంచలన ట్వీట్ చేశారుకూటమి అధికారంలోకి వచ్చిన తరువాత చాలామంది పనితీరు ఆశాజనకంగా లేదని ఇప్పటికే పలుమార్లు ట్వీట్ల రూపంలో తన సర్వే అంశాలను వెల్లడించారు ప్రవీణ్ పుల్లట. అయితే తాజా గణాంకాల ప్రకారం ఈసారి 41 మంది కూటమి ఎమ్మెల్యేలకు మళ్లీ టిక్కెట్ రాదని.. వచ్చినా ఓడిపోతారని సోషల్ మీడియాలో సంచలన ట్వీట్ చేశారు. దీంతో ఇది రాజకీయ వర్గాల్లో చర్చకు దారి తీస్తోంది. కూటమి ప్రభుత్వం ఏడాది పూర్తి చేసుకోనున్న తరుణంలో మరిన్ని సంచలన విషయాలు బయటపెడతానంటూ ప్రవీణ్ పుల్లట మరో ట్వీట్ చేశారు. 92 శాతం వన్ టైం ఎమ్మెల్యేలు మొదటిసారి.. చివరిసారి అంటూ మరో కామెంట్ కూడా పెట్టారు. అయితే ఇది ఎవరి గురించి అన్న విషయం మాత్రం చెప్పలేదు. అయితే ప్రవీణ్ పుల్లట త్వరలో మరిన్ని అంశాలు బయట పెడతారా? లేకుంటే హింట్స్ తో సరి పెడతారా? అన్న దానిపై ఉత్కంఠ కొనసాగుతోంది.ఏపీలో కూటమిఅంతులేని మెజారిటీతో గెలిచింది. 164 అసెంబ్లీ సీట్లతో ఏకపక్ష విజయం సాధించింది. అయితే ప్రభుత్వం ప్రజల అంచనాలకు చేరుకోలేకపోతోందన్న కామెంట్స్ వినిపిస్తున్నాయి. ఇంకా సంక్షేమ పథకాలు పూర్తిస్థాయిలో అమలుకు నోచుకోకపోవడం, అటు పాలన సైతం సజావుగా సాగకపోవడం వంటి కారణాలతో ప్రభుత్వం పై అసంతృప్తి ఉంది. కానీ ఏడాది పాలన కూడా పూర్తి కాకపోవడంతో అది వ్యతిరేకత కు టర్న్ కాలేదు. అయితే ఎన్నికలకు ముందు కూటమికి అనుకూలంగా ఉండే ప్రవీణ్ పుల్లట సర్వే.. ఇప్పుడు వ్యతిరేకంగా మారడం మాత్రం మూడు పార్టీల్లో ఒక రకమైన ఆందోళన కనిపిస్తోంది. ముఖ్యంగా ఎమ్మెల్యేల పనితీరు బాగా లేదన్న విమర్శలు వస్తున్న తరుణంలో సీఎం చంద్రబాబు కఠిన చర్యలకు ఉపక్రమించాలన్న డిమాండ్ వినిపిస్తోంది2024 ఎన్నికల్లో చాలామంది కొత్తవారికి అవకాశం ఇచ్చారు. దాదాపు 80 నుంచి 100 మంది కొత్తగా ఎన్నికైన వారే. ఎన్నికల ఫలితాలు వచ్చిన తర్వాత ఎన్డీఏ శాసనసభ పక్ష సమావేశం నిర్వహించారు చంద్రబాబు. ప్రజలు బాధ్యతతో ఈ విజయాన్ని కట్టబెట్టారని.. దీనిని నిలుపుకోవాల్సిన అవసరం ఉందని కూడా చెప్పుకొచ్చారు. ప్రజల నుంచి వ్యతిరేకత రాకుండా చూసుకోవాల్సిన బాధ్యత ప్రతి ఒక్క ఎమ్మెల్యే పై ఉందని తేల్చి చెప్పారు. అటు తర్వాత కూడా వర్క్ షాపులు నిర్వహించి మరి చాలా అంశాలపై గట్టిగానే హెచ్చరికలు పంపారు. అయినా సరే కొంతమంది ఎమ్మెల్యేల వ్యవహార శైలిలో మార్పు రావడం లేదు. మరి ఈ సర్వే తోనైనా జాగ్రత్త పడతారా? లేదా? అన్నది తెలియాలి.

## కేంద్రంతో మాట్లాడి ఆర్డీటీకి ఊపిరి పోస్తాం



-మొదటిపేజీ తరువాయి

బాగా తెలుసునని.. నిస్వార్థంగా సేవలందించే ఆ సంస్థకు నిధులు ఆగకుండా చూస్తామన్నారు. దీని పై కేంద్రానికి లేఖ రాయడంతో పాటు వ్యక్తిగతంగా కూడా మాట్లాడుతామని ముఖ్యమంత్రి హామీ ఇచ్చినట్లు వారు తెలిపారు. ఆర్డీటీని మరోసారి ఎఫ్.సి.ఆర్.ఏ కోసం దరఖాస్తు చేసుకోవడమా లేక మరో మార్గమా అన్నది చూడాలన్నారు. అప్పటి వరకు ఆర్డీటీ నిధుల వినియోగానికి ఎలాంటి ఆటంకం లేకుండా చూస్తామని ముఖ్యమంత్రి స్పష్టమైన హామీ ఇచ్చినట్టు కాలువ శ్రీనివాసులు తెలిపారు.ఖ

## అప్పన్న సన్నిధిలో ఏడుగురు భక్తులు మృతి

-మొదటిపేజీ తరువాయి

చొప్పున ఎక్స్‌గ్రేషియా ప్రకటించారు. అదేవిధంగా సంఘటనపట్ల ప్రధాని నరేంద్రమోదీ తీవ్ర విచారం వ్యక్తం చేశారు. కేంద్రం తరపున మృతుల కుటుంబాలకు రూ.2 లక్షలు, క్షతగాత్రులకు రూ.50 వేలు చొప్పున ప్రధాని ప్రకటించారు. సింహాచలం ఆలయంలో ప్రకృతి వైపరీత్యం వలన భక్తులు ప్రాణాలు కోల్పోవడం దురదృష్టకరం, బాధాకరమని రాష్ట్ర దేవాదాయశాఖ మంత్రి రామనారాయణరెడ్డి దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు.

**మృతి చెందిన వారు వీరే..**

విశాఖపట్నం మధురవాడకు చెందిన సాఫ్ట్‌వేర్ ఉద్యోగులు పిల్లా మహేష్, పిల్లా శైలజ దంపతులు, హెచ్ బి కాలనీ విశాఖపట్నం కు చెందిన గుజ్జారి మహాలక్ష్మి, విశాఖపట్నం హెచ్బీ కాలనీ వెంకోజి పాలెం కు చెందిన పైలా వెంకటరత్నం, అంబాజీపేట, మాచవరం, తూర్పుగోదావరి జిల్లాకు చెందిన కుంపట్ల మణికంఠ ఈశ్వర శేషారావు, అడవివరం సింహాచలం కు చెందిన ఎడ్ల వెంకటరావు, కొర్లపాటి వారి పాలెం, అంబాజీపేట మాచవరం కు చెందిన పత్తి దుర్గా స్వామి నాయుడు మృతి చెందినట్లు దేవాదాయ శాఖ మంత్రి ఆనం రామనారాయణరెడ్డి ప్రకటించారు.

## నెల్లూరులో కారు బీభత్సం.. ఆరుగురి దుర్మరణం

**నెల్లూరు :** కారు బీభత్సంతో బుధవారం జిల్లాలో ఘోర ప్రమాదం చోటు చేసుకుంది. రోడ్డు పక్కనే ఉన్న ఓ హోటల్‌లోకి కారు దూసుకెళ్లి ఆరుగురు మృతి చెందారు. మరో నలుగురికి గాయాలు కాగా చికిత్స కోసం ఆస్పత్రికి తరలించారు. కొవూరు మండలం పోతిరెడ్డిపాలెంలో ఈ ఘోరం చోటు చేసుకుంది. మృతులంతా నారాయణ మెడికల్ కాలేజ్ స్టూడెం?ట్స్‌గా తెలుస్తోంది. పోతిరెడ్డిపాలెం వద్ద కారు బీభత్సం ఘటనలో మృతులు మెడిసిన్ సెకండ్ ఇయర్ చదువుతున్న నరేష్, అభిషేక్, జీవన్, యగ్నేష్, అభిసాయిలుగా పోలీసులు ప్రకటించారు. గాయపడిన నవనీత్ అనే విద్యార్థి ఆస్పత్రిలో చికిత్స పొందుతున్నాడు. ఇక.. ఈ దుర్ఘటనలో షాప్‌లో ఉన్న రమణయ్య సైతం మృతి చెందాడు. బుచ్చిరెడ్డిపాలెం లో ఓ నిశ్చితార్థ వేడుకకు హాజరై కారులో విద్యార్థులు తిరిగి వస్తుండగా ఈ ఘోరం జరిగింది. వేగంగా వచ్చిన కారు అదుపుతప్పి హొటల్‌లోకి దూసుకెళ్లిందని ప్రత్యక్ష సాక్ష్యులు చెబుతున్నారు. ఈ ఘటనపై కేసు నమోదు చేసుకున్న పోలీసులు దర్యాప్తు చేపట్టారు.

## సామాజిక పెన్షన్లలో భారీగా అక్రమాలు

**వియవాడ :** ఏపీ ప్రభుత్వం అమలు చేస్తోన్న సామాజిక పెన్షన్లలో భారీగా అక్రమాలు వెలుగు చూస్తున్నాయి. వేల సంఖ్యలో అనర్హులను గుర్తిస్తున్నారు. వికలాంగుల పెన్షన్లలో ఇప్పటి వరకు 65వేల మంది అనర్హులను గుర్తించారు. పెన్షన్ల తనిఖీ పూర్తయ్యేనాటికి ఈ సంఖ్య మరింత పెరుగనుంది.ఏపీలో సామాజిక పెన్షన్ల తనిఖీలో తవ్వే కొద్ది అక్రమాలు వెలుగు చూస్తున్నాయి. రాష్ట్ర వ్యాప్తంగా పెద్ద ఎత్తున అనర్హులకు పెన్షన్లు చెల్లిస్తున్నారని ప్రజా ప్రతినిధులు ఫిర్యాదు చేయడంతో ఏపీ ప్రభుత్వం వికలాంగుల పెన్షన్ల తనిఖీ చేపట్టింది. వికలాంగులకు రూ.6 వేల నుంచి రూ.15వేల వరకు పెన్షన్లు చెల్లిస్తుండటంతో పెద్ద ఎత్తున అనర్హులు వాటిని దక్కించుకుంటున్నారు.ఏపీప్రభుత్వం అందిస్తోన్న సామాజిక పెన్షన్లను తప్పుడు ధృవీకరణ పత్రాలతో పొందుతున్నవారి డొంక కదులుతోంది. గత మూడు నెలలుగా రాష్ట్ర వ్యాప్తంగా ప్రభుత్వం సామాజిక పెన్షన్లను వైద్య బృందాలతో తనిఖీ చేయిస్తోంది. ఈ క్రమంలో బోగస్ సర్టిఫికెట్లతో పెన్షన్లు పొందుతున్న వారిని పెద్ద సంఖ్యలో గుర్తించారు.ఏపీలో నెలకు రూ.6 వేలు నుంచి రూ.15వేల వరకు సామాజిక పెన్షన్లను చెల్లిస్తున్నారు. ఈ క్రమంలో తొలిదశలో రూ.15వేల పెన్షన్లు పొందుతున్న వారిలో అనర్హులను గుర్తించి వాటిని తొలగించారు.రెండో దశలో మార్చి నుంచి రూ.6 వేల పెన్షన్ పొందుతున్న వారికి క్షేత్ర స్థాయి పరీక్షలు నిర్వహించిన అనర్హులను తొల గిస్తున్నారు. శారరీక వైకల్యంలో భాగంగా అయిదు విభా?గాల్లో ప్రతి నెల 8లక్షల మందికి రూ.6 వేల పెన్షన్ చెల్లిస్తున్నారు.ఈ ఏడాది ఫిబ్ర వరి నుంచి ఆరోగ్య శాఖ, సెర్ప్ అధికారుల బృందాలు వైకల్య నిర్ధారణ పరీక్షలు నిర్వహిస్తున్నాయి. లబ్దిదారులను ఎంపిక చేసిన ఆసుపత్రులలో వైద్య పరీక్షలు చేయించుకోవాలని ప్రభుత్వం సూచించింది.మొత్తం పెన్షనర్లలో 4లక్షల మంది ఆర్థోపెడిక్ సమస్యలు ఉన్న వారున్నారు. మిగిలిన వారిలో ఈఎన్టీ, కంటి చూపు లోపం, మానసిక వైకల్యం ఇతర సమస్యలున్న వారున్నారు.ఇప్పటి వరకు 3 లక్షల మందికి వైద్య పరీక్షలు పూర్తి చేయగా వారిలో సుమారు 65 వేల మంది అనర్హులను గుర్తించారు. పది వేల మందికి వైకల్యం ఉన్నా.. పెన్షన్ పొందే స్థాయిలో శారీరక వైకల్యం లేదు.శ్రీకాకుళం, విజయనగరం, తూర్పుగోదావరి, కృష్ణా జిల్లాలో అనర్హులుఅధికంగా ఉన్నట్లు గుర్తించారు. నెల్లూరు, అనంత పురం, కర్నూలు, తిరు పతి జిల్లాల్లో అనర్హులు పట్టుబడుతున్నారు.అంగవైకల్యం, మానసిక, ఈఎన్టీ సమస్యలున్న వారికి నవంబర్ వరకు పరీక్షలు నిర్వహిస్తారు. నెలకు రూ.15 వేల పెన్షన్ పొందే 24,091 మందిలో 7,256 మంది అనర్హులలను గతంలోనే గుర్తించారు. మిగిలిన 70% లో 31.29% మంది రూ.6వేల పెన్షన్‌కు మాత్రమే అర్హత ఉంది.తక్కువ వైకల్యం ఉన్న వారికి 40శాతానికి పైగా వైకల్యంగా నమోదు చేయడంతో వారికి రూ.6వేల పెన్షన్ లభిస్తోంది.

## నెల్లూరులో కారు బీభత్సం.. ఆరుగురి దుర్మరణం

**నెల్లూరు :** కారు బీభత్సంతో బుధవారం జిల్లాలో ఘోర ప్రమాదం చోటు చేసుకుంది. రోడ్డు పక్కనే ఉన్న ఓ హోటల్‌లోకి కారు దూసుకెళ్లి ఆరుగురు మృతి చెందారు. మరో నలుగురికి గాయాలు కాగా చికిత్స కోసం ఆస్పత్రికి తరలించారు. కొవూరు మండలం పోతిరెడ్డిపాలెంలో ఈ ఘోరం చోటు చేసుకుంది. మృతులంతా నారాయణ మెడికల్ కాలేజ్ స్టూడెంట్స్‌గా తెలుస్తోంది.



పోతిరెడ్డిపాలెం వద్ద కారు బీభత్సం ఘటనలో మృతులు మెడిసిన్ సెకండ్ ఇయర్ చదువుతున్న నరేష్, అభిషేక్, జీవన్, యగ్నేష్, అభిసాయిలుగా పోలీసులు ప్రకటించారు. గాయపడిన నవనీత్ అనే విద్యార్థి ఆస్పత్రిలో చికిత్స పొందుతున్నాడు. ఇక.. ఈ దుర్ఘటనలో షాప్‌లో ఉన్న రమణయ్య సైతం మృతి చెందాడు. బుచ్చిరెడ్డిపాలెం లో ఓ నిశ్చితార్థ వేడుకకు హాజరై కారులో విద్యార్థులు తిరిగి వస్తుండగా ఈ ఘోరం జరిగింది. వేగంగా వచ్చిన కారు అదుపుతప్పి హొటల్‌లోకి దూసుకెళ్లిందని ప్రత్యక్ష సాక్ష్యులు చెబుతున్నారు. ఈ ఘటనపై కేసు నమోదు చేసుకున్న పోలీసులు దర్యాప్తు చేపట్టారు.

# నిట్టూరు గ్రామస్తులు
# కలిసికట్టుగా, స్వేచ్ఛగా జీవించాలి





– : జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్.వి,

– : పౌరహక్కుల దినోత్సవం సందర్భంగా యల్లనూరు మండలంలోని 85 నిట్టూరు గ్రామంలో పర్యటించిన జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్.వి, అసిస్టెంట్ కలెక్టర్, తదితరులు

**అంకుశం న్యూస్ అనంతపురం, ఏప్రిల్ 30 :** నిట్టూరు గ్రామస్తులు కలిసికట్టుగా, స్వేచ్ఛగా, శాంతియుతంగా జీవించాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్.వి, పిలుపునిచ్చారు. బుధవారం పౌరహక్కుల దినోత్సవం సందర్భంగా యల్లనూరు మండలంలోని 85 నిట్టూరు గ్రామంలో జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్.వి, , అసిస్టెంట్ కలెక్టర్ సచిన్ రహర్, రాష్ట్ర ఎస్సీ కార్పొరేషన్ డైరెక్టర్ కమలమ్మ, తదితరులు పర్యటించి గ్రామస్తులతో సమావేశం నిర్వహించారు.

– ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రతినెల జిల్లాలో ఒక గ్రామాన్ని ఎంపిక చేసుకుని అక్కడ పౌరహక్కుల దినోత్సవం చేపడుతున్నామన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ తో పాటు ఆయా శాఖల అధికారులు, పోలీసు వారు పాల్గొంటారన్నారు. గ్రామంలో పరిస్థితులు ఎలా ఉన్నాయి అనేది నేరుగా మాట్లాడుకోవాల్సిన అంశమని, రాజ్యాంగం చెప్పినటువంటిది గ్రామగ్రామాన, వార్డుల్లో అదే జరుగుతోందా, అలా ఉండేలా చూసుకోవాల్సిన బాధ్యత అధికారులపై ఉందన్నారు. రాబోయే రోజుల్లో జిల్లాలో ప్రివెన్షన్ ఆఫ్ ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసులు పోలీస్ స్టేషన్ వారిగా వివరాలు సేకరించాలని సోషల్ వెల్ఫేర్ డిడి ని ఆదేశించారు. పోలీస్ స్టేషన్ వారిగా, మండల వారీగా కేసుల వివరాలు సేకరించి ఏ మండలంలో ఎక్కువ కేసులు ఎక్కువగా నమోదవుతున్నాయో ఆ మండలానికి తాను, జిల్లా ఎస్పీ వెళ్లడం జరుగుతుందన్నారు. సమస్యాత్మక గ్రామానికి వెళ్లి ఎందువల్ల అక్కడ గొడవలు జరుగుతున్నాయనేది మాట్లాడుకుందామని, గ్రామంలో రచ్చబండపై తాము కూర్చుంటామని, అధికారికంగా ఏమైనా పనులు చేయాల్సి ఉంటే తాము చేస్తామని, లేదా పెద్దవాళ్లు మాట్లాడుకోగలిగి సమస్యలు పరిష్కరించుకుంటారా అంటే అది చేయాలన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ఈ అంశాన్ని చాలా సీరియస్ గా తీసుకుందన్నారు. ప్రతి గ్రామంలోనూ స్మశాన వాటిక ఉండాలన్నారు. గ్రామంలో వివిధ కులాల నమ్మకాలను గౌరవిస్తూ స్మశాన వాటికకు స్థలాన్ని కేటాయించడం చేయాలని ఆర్డీఓకు సూచించారు. చనిపోయిన వారికి స్మశాన వాటిక లేకపోవడం బాధాకరమని, అలాంటిది జిల్లాలో ఎక్కడ ఉండకూడదని, ప్రభుత్వం అండగా ఉంటుందని, ఇందుకోసం పౌరహక్కుల దినోత్సవం నిర్వహిస్తున్నామన్నారు. జిల్లా విజిలెన్స్ అండ్ మానిటరింగ్ కమిటీ సభ్యులు చిత్తశుద్ధితో పనిచేస్తున్నారని, వారికి కృతజ్ఞతలు తెలియజేస్తున్నామన్నారు. గ్రామంలో నెలకొన్న సమస్యలను పరిష్కారం చేసే ప్రయత్నం చేస్తామన్నారు. ఎస్సీ కాలనీలో నెలకొన్న తాగునీటి సమస్యను ఆర్డబ్ల్యూఎస్ అధికారులతో మాట్లాడి పరిష్కరించాలన్నారు. గ్రామంలో ఎస్సిలు, ఎస్టీ తల్లిదండ్రులు తమ పిల్లలను బాగా చదివించాలన్నారు.

– అనంతరం జిల్లా కలెక్టర్, అసిస్టెంట్ కలెక్టర్ తదితరులు గ్రామంలో పర్యటించారు. గ్రామంలోని ఎస్సీ కాలనీలోని పుష్పలత S/O బాలరాజు ఇంటికి వెళ్లి గ్రామంలో ఎన్ని ఏళ్ల నుంచి ఉంటున్నారు, అందరూ కలిసిమెలిసి ఉంటున్నారా, సమస్యలు ఉన్నాయా అని అడిగి తెలుసుకున్నారు. పిల్లలను బాగా చదివించాలని సూచించారు. వారింట్లో మంచినీరు తాగారు. తదనంతరం గ్రామంలోని వీధుల్లో తిరిగారు.



గ్రామంలో మురుగునీరు రోడ్లపై ప్రవహించకుండా సిసి డ్రైన్ నిర్మించాలని ఎంపీడీవోను జిల్లా కలెక్టర్ ఆదేశించారు. విలేజ్ ప్లాన్ చూసి ఎవరెవరు రోడ్డును ఆక్రమించుకున్నారు చూసుకుని సర్వే చేసి తొలగించాలని, ఇందుకు అందరూ సహకరించాలన్నారు. ఆ తర్వాత గ్రామంలోని శ్రీ చెన్నకేశవ స్వామి దేవాలయంలో జిల్లా కలెక్టర్ ప్రత్యేక పూజలు నిర్వహించారు.

– ఈ కార్యక్రమంలో అనంతపురం ఆర్డీఓ కేశవనాయుడు, డీఎస్పీ వెంకటేశ్వర్లు, గ్రామ సర్పంచ్ శారద, ఎంపిటిసి శ్రీదేవి, ఎంపీపీ పూజారి గంగాదేవి, సోషల్ వెల్ఫేర్ జెడి రాధిక, డిటిడబ్ల్యువో రామాంజనేయులు, డివిఎంసి మెంబర్లు ఇమామ్, ఎల్లన్న, తహసిల్దార్ శేషారెడ్డి, ఎంపీడీవో వాసుదేవ రెడ్డి, వీఆర్వో వినోద్, గ్రామస్తులు పాల్గొన్నారు.

## ఆరోగ్య సమస్యలు లేకుండా రిటైర్డ్ కావడం అదృష్టం

– అదనపు ఎస్పీ డి.వి.రమణమూర్తి

– పదవీ విరమణ పొందిన ఎస్బీ ఎస్ఐ గురుమూర్తికి ఘనంగా సన్మానం



**అంకుశం న్యూస్ అనంతపురం ఏప్రిల్ 30:** ఆరోగ్య సమస్యలు లేకుండా రిటైర్డ్ కావడం అదృష్టమని అదనపు ఎస్పీ డి.వి.రమణమూర్తి అభిప్రాయపడ్డారు. జిల్లా ఎస్పీ పి.జగదీష్ ఆదేశాల మేరకు పదవీ విరమణ పొందిన ఎస్బీ ఎస్ఐ గురుమూర్తికి ఈరోజు స్థానిక పోలీసు కాన్ఫరెన్స్ హాలులో ఘనంగా సన్మానం చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన అదనపు ఎస్పీ డి.వి.రమణమూర్తి పదవీ విరమణ పొందిన ఎస్ఐ గురుమూర్తికి వేసి శాలువాతో సత్కరించారు. జ్ఞాపిక అందజేసి ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా అదనపు ఎస్పీ మాట్లాడుతూ...ఎస్ఐ గురుమూర్తి పోలీసు శాఖలో అంకితభావంతో విశేష సేవలు అందించారన్నారు. క్రమశిక్షణ, నిబద్ధతతో విధులు నిర్వహించడంతో పాటు, ప్రజలకు అహర్నిశలు సేవలు అందించారని ప్రశంసించారు. పోలీసు ఉద్యోగం ఒత్తిడితో కూడుకున్నదైనా, సమాజ రక్షణ కోసం సేవ చేయడం గొప్ప గౌరవంగా అభివర్ణించారు. పదవీ విరమణ పొందిన ఎస్ఐ సుమారు 35 సంవత్సరాలకు పైగా వివిధ హోదాల్లో విధులు నిర్వహించి, పోలీసు శాఖకు విశేష సేవలు అందించారని గుర్తు చేశారు. ఎలాంటి ఆరోగ్య సమస్యలు లేకుండా పదవీ విరమణ చేస్తుండటం సంతోషమన్నారు. కుటుంబ సభ్యులతో ఆరోగ్యంగా, ఆనందంగా గడపాలని ఆకాంక్షించారు. అలాగే, అవసరమైనప్పుడు పోలీస్ శాఖ ఎల్లప్పుడూ అండగా ఉంటుందని, భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఎస్బీ సి.ఐ లు ధరణీకిశోర్, క్రాంతికుమార్, ఎస్బీ ఎస్సైలు చౌదరి, వెంకటకృష్ణ మరియు ఎస్బీ సిబ్బంది, పదవీ విరమణ పొందిన ఎస్ఐ కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

## సీఎం రేవంత్ రెడ్డి కి ఘన స్వాగతం

తెలంగాణ ముఖ్యమంత్రి ని మర్యాదపూర్వకంగా కలిసిన ఏలూరు రేంజ్ ఐజిపి శ్రీ జి.వి.జి అశోక్ కుమార్.





**అంకుశం న్యూస్ విజయవాడ ఏప్రిల్ 30:** కంకిపాడు నందు మాజీ మంత్రివర్యులు దేవినేని ఉమామహేశ్వర రావు గారి కుమారుని వివాహ కార్యక్రమానికి హాజరైన తెలంగాణ ముఖ్యమంత్రి వర్యులు రేవంత్ రెడ్డి గారిని ఏలూరు రేంజ్ ఐజిపి జి.వి.జి .అశోక్ కుమార్ , జిల్లా ఎస్పీ ఆర్ .గంగాధరరావు, మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందజేసి స్వాగతం పలికారు.

## త్వరగా చేనేత సహకార ఎన్నికలు

రాష్ట్ర చేనేత, జౌళి శాఖ మంత్రి సవిత



**అంకుశం ప్రతినిధిఅమరావతి : ఏప్రిల్ 30:** చేనేత సహకార సంఘాల ఎన్నికలకు చర్యలు తీసుకోవాలని రాష్ట్ర చేనేత, జౌళి శాఖ మంత్రి ఎస్.సవిత ఆదేశించారు. ఇటీవల చేనేత జౌళి శాఖ ముఖ్య ప్రధాన కార్యదర్శిగా ఇటీవల నియమితులైన ఆర్పీ సోసిడియా మర్యాపూర్వకంగా అమరావతిలోని రాష్ట్ర సచివాలయంలో మంత్రి సవితను ఆమె కార్యాలయంలో బుధవారం కలిశారు. ఈ సందర్భంగా చేనేతల అభివృద్ధికి ప్రభుత్వం తీసుకుంటున్న చర్యలపై చర్చించారు. మంత్రి సవిత మాట్లాడుతూ, చేనేతలకు 365 రోజుల పాటు పని కల్పించడంతో పాటు ఆత్మగౌరవంతో జీవనం సాగించడమే సీఎం చంద్రబాబునాయుడు ధ్యేయమన్నారు. ఇందు కనుగుణంగా పలు పథకాలను రూపొందించారన్నారు. ఈ నేపథ్యంలో కేంద్ర ప్రభుత్వం నుంచి వీలైనంత ఎక్కువ ప్రాజెక్టులు, నిధులు రాబట్టేలా చర్యలు తీసుకోవాలన్నారు.

ఆప్కో ద్వారా విక్రయాలు పెంచండి. ఆప్కోలో ప్రక్షాళన చేపట్టాలని, చేనేత వస్త్రాలు విక్రయాలు పెరిగేలా చేనేత బజార్లు విస్తృతంగా నిర్వహించాలని స్పెషల్ చీఫ్ సెక్రటరీ ఆర్పీ సిసోడియాకు మంత్రి సూచించారు. ప్రభుత్వ డిపార్ట్ మెంట్ల ఆర్డర్ల మేరకు త్వరితగతిన ఆప్కో ద్వారా క్లాత్ సప్లయ్ చేయాలన్నారు. విద్యా సంవత్సరం ప్రారంభానికి ముందే సాంఘిక, గిరిజన సంక్షేమ హాస్టళ్లకు దుప్పట్లు, టవళ్లు, ఇతర అవసరాలకు అవసరమయ్యే క్లాత్ ను అందజేయాలన్నారు. ప్రభుత్వ ఆసుపత్రులకు అవసరమైన క్లాత్ కు సంబంధించి ఆర్డర్లు సేకరించి, ఆప్కో ద్వారా సప్లయ్ చేసేలా చర్యలు తీసుకోవాలన్నారు. రాష్ట్రంతో పాటు జాతీయ స్థాయిలో పెద్ద పెద్ద నగరాల్లో చేనేత బజార్లు నిర్వహించారు. రాష్ట్రంలో క్లస్టర్ల ఏర్పాటుకు తక్షణమే చర్యలు తీసుకోవాలన్నారు. చేనేత సహకార సంఘాల ఎన్నికలు వీలైనంత త్వరగా నిర్వహణకు సిద్ధమవ్వాలన్నారు. ఇందుకు కోసం సొసైటీ బలోపేతంపై దృష్టి పెట్టాలన్నారు. చేనేతలు ఆత్మ గౌవరంతో జీవనం సాగించాలన్నది సీఎం చంద్రబాబు లక్ష్యమని, ఆయన ఆశయ సాధనకు ప్రాధాన్యమివ్వాలని మంత్రి సవిత స్పష్టం చేశారు.

హస్త కళాకారులకు నైపుణ్య శిక్షణివ్వండి...

రాష్ట్రంలో హస్త కళల అభివృద్ధికి ప్రభుత్వం పీట వేస్తోందని మంత్రి సవిత తెలిపారు. దీనిలో భాగంగా లేపాక్షిని అన్ని విధాలా అభివృద్ధి చేయాలని తెలిపారు. కస్టమర్లకు ఆకట్టుకునేలా హస్త కళారూపాల తయారీకి కళాకారులను అవసరమైన నైపుణ్య శిక్షణ అందజేయాలన్నారు. ముఖ్యంగా వెదురు, అరటి ఫైబర్ తో తయ్యారయ్యే కళారూపాలను నేటి అభిరుచులకు అనుగుణంగా రూపొదించేలా చూడాలని మంత్రి సవిత ఆదేశించారు.

## ఆలూరు సాంబశివారెడ్డికి
## ఆస్ట్రేలియాలో ఘన స్వాగతం






**అంకుశం న్యూస్ అనంతపురం ఏప్రిల్ 30:** వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ఎన్.ఆర్.ఐ విభాగ గ్లోబల్ కోఆర్డినేటర్ శ్రీ ఆలూరు సాంబశివారెడ్డి, పార్టీ గ్లోబల్ ఔట్‌రిచ్ కార్యక్రమాల్లో భాగంగా ఏప్రిల్ 30న సిడ్నీ నగరానికి చేరుకున్నారు. విదేశీ పర్యటనలో భాగంగా ఆస్ట్రేలియాలో చేరుకున్న ఆయనకు సిడ్నీ ఏర్పోర్ట్ లో ఆస్ట్రేలియా వైఎస్సార్సీపీ కన్వీనర్ శ్రీ చింతలచేరు సూర్యనారాయణ రెడ్డి నేతృత్వంలో ప్రముఖ నాయకులు లంకెల రాజశేఖర్ రెడ్డి, యెల్ల అమరనాథ్, గొల్లపల్లి చంద్రమౌళి రెడ్డి, కె.ఎల్. ఉమేశ్, మురారిచింతల పెద్దిరెడ్డి, వుమ్మడి మనోహర్, గాయం శ్రీనివాస్ రెడ్డి, హనుమంత్ రెడ్డి, వరడి రాజేందర్, విజయ్, దేవశేఖర్ మరియు బొమ్మక శివా రెడ్డి ఆధ్వర్యంలో హృదయపూర్వకంగా స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ఆలూరు సాంబశివారెడ్డి మాట్లాడుతూ "ప్రవాస వైఎస్సార్సీపీ కుటుంబం నుండి ఇలా ఘనమైన స్వాగతం పొందటం నాకు గర్వకారణం. పార్టీని ప్రపంచవ్యాప్తంగా బలోపేతం చేయడం నా బాధ్యత. ప్రతి ఒక్కరి మద్దతుతో 2029లో ప్రజల ప్రభుత్వాన్ని తిరిగి తీసుకురావడమే మనందరి లక్ష్యం" అని అన్నారు. ఆస్ట్రేలియాలోని ప్రముఖ నగరాల్లో మే 2 – సిడ్నీ,మే 3 – మెల్బోర్న్,మే 4 – బ్రిస్బేన్నగరాల్లో మద్దతుదారులతో సమావేశాలు నిర్వహించనున్నట్టు వెల్లడించారు.

## మండపేట రైతు
## బజార్ ను తనిఖీ చేసిన ఎమ్మెల్యే వేగుళ్ళ



**కోనసీమ జిల్లా అంకుశం న్యూస్ రిపోర్టర్ ఏప్రియల్ 30:** వినియోగ దార్లకు నాణ్యమైన సరుకులు సరసమైన ధరలకు అందించాలనే ఉద్దేశంతో ప్రభుత్వం రైతు బజార్లను నిర్వహిస్తుందని రాష్ట్ర అంచనాల కమిటి చైర్మన్, ఎమెల్యే వేగుళ్ళ జోగేశ్వరరావు అన్నారు. మండపేట రైతు బజార్ ను బుధవారం ఆయన ఆకస్మికంగా తనిఖీ చేశారు. అధికార్లు నిర్ణయించిన ధరలకు అనుగుణంగానే ప్రజలకు రైతుబజార్లో కూరగాయలు, నిత్యావసర సరుకులను అందజేయాలని ఎమ్మెల్యే తెలిపారు. ప్రజలకు విక్రయించే సరకుల నాణ్యత, ధరలపై స్వయంగా పరిశీలన చేపట్టారు. నాణ్యత లేని ఉత్పత్తులు విక్రయిస్తే ఉపేక్షించబోమని స్పష్టం చేశారు. వినియోగదారులతో మాట్లాడి వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో అల్లూరి రామకృష్ణ చౌదరి, పాలచర్ల రాంబాబు, ఎస్టేట్ ఆఫీసర్ బోళ్ళ సతీష్, తదితర్లు పాల్గొన్నారు.

## వ్యవసాయ యాంత్రీకరణ పథకం
## పంపిణీ కార్యక్రమం లో పాల్గొన్న మంత్రి సుభాష్





**కోనసీమ జిల్లా అంకుశం న్యూస్ రిపోర్టర్ ఏప్రియల్ 30:** రామచంద్రపురం నియోజకవర్గం ద్రాక్షారామం లో వ్యవసాయం కమిటీ కార్యాలయం లో వ్యవసాయ యాంత్రీకరణ పథకం పంపిణీ కార్యక్రమం లో పాల్గొన్న ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర కార్మిక శాఖ మంత్రివర్యులు వాసంశెట్టి సుభాష్ ఈ కార్యక్రమం లో కూటమి నాయకులు, కార్యకర్తలు,అభిమానులు పాల్గొన్నారు.

# ఆరోగ్య సమస్యలు లేకుండా రిటైర్డ్ కావడం అదృష్టం

- అదనపు ఎస్పీ డి.వి.రమణమూర్తి
- పదవీ విరమణ పొందిన ఎస్బీ ఎస్ఐ గురుమూర్తికి ఘనంగా సన్మానం



**అంకుశం న్యూస్ అనంతపురం ఏప్రిల్ 30:** ఆరోగ్య సమస్యలు లేకుండా రిటైర్డ్ కావడం అదృష్టమని అదనపు ఎస్పీ డి.వి.రమణమూర్తి అభిప్రాయపడ్డారు. జిల్లా ఎస్పీ పి.జగదీష్ ఆదేశాల మేరకు పదవీ విరమణ పొందిన ఎస్బీ ఎస్ఐ గురుమూర్తికి ఈరోజు స్థానిక పోలీసు కాన్ఫరెన్స్ హాలులో ఘనంగా సన్మానం చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన అదనపు ఎస్పీ డి.వి.రమణమూర్తి పదవీ విరమణ పొందిన ఎస్ఐ గురుమూర్తికి వేసి శాలువాతో సత్కరించారు. జ్ఞాపిక అందజేసి ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా అదనపు ఎస్పీ మాట్లాడుతూ...ఎస్ఐ గురుమూర్తి పోలీసు శాఖలో అంకితభావంతో విశేష సేవలు అందించారన్నారు. క్రమశిక్షణ, నిబద్ధతతో విధులు నిర్వహించడంతో పాటు, ప్రజలకు అహర్నిశలు సేవలు అందించారని ప్రశంసించారు. పోలీసు ఉద్యోగం ఒత్తిడితో కూడుకున్నదైనా, సమాజ రక్షణ కోసం సేవ చేయడం గొప్ప గౌరవంగా అభివర్ణించారు. పదవీ విరమణ పొందిన ఎస్ఐ సుమారు 35 సంవత్సరాలకు పైగా వివిధ హెూదాల్లో విధులు నిర్వహించి, పోలీసు శాఖకు విశేష సేవలు అందించారని గుర్తు చేశారు. ఎలాంటి ఆరోగ్య సమస్యలు లేకుండా పదవీ విరమణ చేస్తుండటం సంతోషమన్నారు. కుటుంబ సభ్యులతో ఆరోగ్యంగా, ఆనందంగా గడపాలని ఆకాంక్షించారు. అలాగే, అవసరమైనప్పుడు పోలీస్ శాఖ ఎల్లప్పుడూ అండగా ఉంటుందని, భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఎస్బీ సి.ఐ లు ధరణీకిశోర్, క్రాంతికుమార్, ఎస్బీ ఎస్సైలు చౌదరి, వెంకటకృష్ణ మరియు ఎస్బీ సిబ్బంది, పదవీ విరమణ పొందిన ఎస్ఐ కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

# ఆర్డిటికీ అన్ని విధాలుగా అండగా ఉంటాం

- కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలకు నివేదిక ఇస్తాం
- అనంత కలెక్టర్ డాక్టర్ వి వినోద్ కుమార్



**అంకుశం న్యూస్ అనంతపురం ఏప్రిల్ 30** :రూరల్ డెవలప్మెంట్ ట్రస్ట్ కార్యక్రమాలు అనంతపురంలో ఎటువంటి ఇబ్బంది లేకుండా జరిగేందుకు జిల్లా యంత్రాంగం తరపున అన్ని విధాలుగా అండగా ఉంటామని అవసరమైతే కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలకు నివేదిక తప్పకుండా ఇస్తామని ఆర్డిటి జిల్లాకు చేసిన సేవలు అందరికీ తెలిసినదేనని అందులో ప్రత్యేకంగా చెప్పాల్సిన అవసరం ఏమీ లేదని అనంతపురం జిల్లా కలెక్టర్ డాక్టర్ వి వినోద్ కుమార్ అన్నారు జిల్లా ప్రజల ఆకాంక్షను సేవ్ ఆర్డిటి అఖిలపక్ష కమిటీ ఇచ్చినటువంటి వినతి పత్రాన్ని తప్పకుండా కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలకి పంపిస్తామని అన్ని విధాలుగా సహకారం అందిస్తామని డాక్టర్ వి వినోద్ కుమార్ కలెక్టర్ అన్నారు. బుధవారం ఉదయం జాయింట్ యాక్షన్ కమిటీ జేఏసీ ఆర్డిటిస్ పరిరక్షణ దేంగా పోరాటం చేస్తున్న విషయం తెలిసింది అందులో భాగంగా ఈరోజు కలెక్టర్ ని కలిసి జాయింట్ యాక్షన్ కమిటీ జేఏసీ ఆర్డిటి కి సంబంధించిన అనేక అంశాలను జిల్లా కలెక్టర్కు వివరించింది. ఈరోజు జిల్లా కలెక్టర్ డాక్టర్ వి. వినోద్ కుమార్ ని కలిసి ఆర్డిటి సేవలు కొనసాగేలా కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలకు సిఫారసు చేయాలని, ఆర్ డి టిఅత్యవసర వైద్య సేవలు అందిస్తున్న హాస్పిటల్స్ లో ఆర్డిటి సేవలు కొనసాగేలా తక్షణ చర్యలు తీసుకోవాలని జాయింట్ యాక్షన్ కమిటీ జేఏసీ కోరింది కోరారుఈరోజు 3 గంటలకు కలిసి ఆర్టిటి సేవల గురించి చర్చించి తదుపరి రాష్ట్రానికి విచ్చేయుచున్న ప్రధానమంత్రి మోడీ గారికి నివేదించే అవకాశం ఉన్నది. రాష్ట్ర ప్రభుత్వముపై నమ్మకం ఉన్నది కాబట్టి తప్పకుండా న్యాయం జరుగుతుందని ,మే 2వ తేదీ తరువాత జేఏసీ తదుపరి ప్రణాళిక తో ముందుకెళ్తామని తెలిపారు. ఈ మచ్చ రామలింగారెడ్డి రాష్ట్ర అధ్యక్షులు ఆంధ్రప్రదేశ్ వర్కింగ్ జర్నలిస్ట్ యూనియన్ ఇతర జేఏసీసిపిఎం పార్టీ నాయకులు రాంభూపాల్ వలి , మాజీ మేయర్ శ్రీమతి స్వరూప టిడిపి జిల్లా అధ్యక్షులు వెంకట శివుడు యాదవ్ , అడ్వకేట్ ఇసాక్ గారు అడ్వకేట్ ఆదెన్న కలెక్టర్ ని కలిశారు.




## 2వ ఏషియన్ యోగాసన స్పోర్ట్స్ ఛాంపియన్ షిప్ లో గోల్డ్ మెడల్ సాధించిన బి.శిరీష ను అభినందించిన ఎంపి కేశినేని శివనాథ్



**అంకుశం న్యూస్ విజయవాడ ఏప్రిల్ 30** :న్యూఢిల్లీలోని ఇందిరా గాంధీ స్పోర్ట్స్ కాంప్లెక్స్లో ఏప్రిల్ 25 నుంచి 27 వరకు నిర్వహించిన 2వ ఏషియన్ యోగాసన స్పోర్ట్స్ ఛాంపియన్ షిప్ లో బంగారు పతకం సాధించిన బి.శిరీష ను విజయవాడ ఎంపి కేశినేని శివనాథ్ (చిన్ని) అభినందించారు. సీనియర్- ఏ విభాగంలో ఆర్టిస్టిక్ పెయిర్ విభాగంలో బంగారు పతాకాన్ని సాధించిన శిరీష గురునానక్ కాలనీలోని విజయవాడ పార్లమెంట్ కార్యాలయం ఎన్టీఆర్ భవన్ లో బుధవారం ఎంపి కేశినేని శివనాథ్ (చిన్ని)ను కలవటం జరిగింది. ఈ సందర్భంగా ఎంపి కేశినేని శివనాథ్ యోగా లో బంగారు పతకం సాధించిన శిరీషను అభినందించటమే కాకుండా శాలువాతో సత్కరించారు. అలాగే శిరీష ఆంధ్రప్రదేశ్ తరుపున పోటీ చేసి ఇండియా యోగాసన టీమ్ కి వైస్ కెప్టెన్ గా ఎన్నికైనందుకు ప్రత్యేకంగా ప్రశంసించారు.భవిష్యత్తులో ఇండియా తరుపున పోటీ పడి అంతర్జాతీయ స్థాయిలో పతకాలు సాధించి రాష్ట్రానికి గుర్తింపు తీసుకురావాలని ఆకాంక్షించారు.

## వైఎస్ షర్మిల ను గృహ నిర్బంధం చేయడం అమానుషం



**కోనసీమ జిల్లా అంకుశం న్యూస్ రిపోర్టర్ ఏప్రియల్ 30:** అమరావతి రాజధాని ప్రాంతంలో పర్యటన చెయ్యడానికి వెళుతున్న ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ అధ్యక్షురాలు వైఎస్ షర్మిల ను గృహ నిర్బంధం చేయడం పట్ల ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర కిసాన్ కాంగ్రెస్ ఛైర్మన్ కామన ప్రభాకరరావు తీవ్రం గా ఖండించారు. ప్రజాస్వామ్యం లో ఎవరైనా, ఎక్కడకు అయినా వెళ్లే హక్కు ఉందన్నారు. దుర్మార్గం గా పోలీసులు మహిళ అని చూడకుండా పీసీసీ అధ్యక్షురాలు వైఎస్ షర్మిల ను బలవంతం గా గెంటడం పట్ల తీవ్రం గా నిరసిస్తున్నట్లు కామన పేర్కొన్నారు. షర్మిల కు ఏదైనా హాని జరిగితే రాష్ట్ర ప్రభుత్వం బాధ్యత వహించవలసి ఉంటుందని కామన హెచ్చరించారు. కాంగ్రెస్ పార్టీ నాయకులు, నేతలను అణగ తొక్కలని ప్రభుత్వం చూస్తే కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు చూస్తూ ఊరుకోరని కామన హెచ్చరించారు.

## విద్యా రంగంలో విశిష్ట సేవలకు గుర్తుగా మల్లిడి శేషవేణికి గౌరవ డాక్టరేట్




**ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా అంకుశం న్యూస్ రిపోర్టర్ ఏప్రియల్ 30:** విద్యా రంగంలో అపూర్వ సేవలందించినందుకు రాయవరం వీఎస్ఆర్ రూరల్ డిగ్రీ కాలేజీ చైర్మన్ డాక్టర్ మల్లిడి శేషవేణి కి గౌరవ డాక్టరేట్ సాదించారు. అమెరికన్ మెరిట్ కౌన్సిల్ ఆధ్వర్యంలో వరల్డ్ చారిటీ వెల్ఫేర్ ఫౌండేషన్ వారు విశాఖపట్నంలో ఇటీవల నిర్వహించిన కార్యక్రమంలో ఈ అవార్డును అందజేశారు. ఈ కార్యక్రమానికి విచ్చేసిన పలువురు ప్రముఖులు మాట్లాడుతూ ... డాక్టర్ శేషవేణి వివాహానికి ముందు ఎస్ఎస్సీ వరకు మాత్రమే చదువుకున్నప్పటికీ, పెళ్లి తర్వాత విద్యాపట్ల ఆసక్తితో చదువు కొనసాగించారని. అదేక్రమంలోడిగ్రీ, పీజీ పూర్తి చేయడం ఒక గొప్ప విషయం అని, ఆమె జీవితం నేటి మహిళలలకు ఆదర్శంగా, స్ఫూర్తిదాయకంగా నిలుస్తోందని అన్నారు. అంతేకాకుండా ఎంతోశ్రద్ధ తో... వీఎస్ఆర్ రూరల్ డిగ్రీ కాలేజీ చైర్మన్గా ఆమె తక్కువ ఖర్చుతో నాణ్యమైన విద్యను అందించడంలో విశేష కృషి చేస్తున్నారు. విద్యార్థుల భవిష్యత్తు కోసం క్యాంపస్ రిక్రూట్మెంట్, సాఫ్ట్ స్కిల్స్ శిక్షణ వంటి కార్యక్రమాలను నిర్వహించి గ్రామీణ యువతకు ఉపాధి అవకాశాలు కల్పిస్తూన్న ఆదర్శమూర్తి కి డాక్టరేట్ రావడం సంతోషంగా ఉందని అన్నారు. ఈసందర్భంగా డాక్టర్ శేషవేణి మాట్లాడుతూ ఈ గౌరవం నాకు రావడం వెనుక నా భర్త డాక్టర్ మల్లిడి అమ్మిరెడ్డి వెన్ను దన్నుగా ఉండటం వల్లేఈ స్థాయికి చేరుకోగలిగానని ఈ గౌరవం నాకు మరింత బాధ్యతను గుర్తు చేసిందని గ్రామీణ విద్యార్థులకు ఇంకా మెరుగైన విద్యా అవకాశాలను అందించేందుకు నేను నిరంతరం కృషి చేస్తానని అన్నారు. ఆ సందర్భంలో డాక్టర్ మల్లిడి అమ్మిరెడ్డి మాట్లాడుతూ ఈరోజుల్లో .. స్త్రీలకు విద్య చాలా అవసరమని పెళ్లి అనే వంకతో చదువును పక్కన పెట్టడం బాధాకరమని పెళ్లిఅనేది విద్యకి ఆటంకంకాదని అన్నారు. ఇదే విషయాన్ని నాభార్య మల్లిడి శేషవేణి నిరూపించారంటూ ప్రశంసించారు. ఈ సందర్భంగా .. విజ్ఞాన విద్యా సంస్థల అధ్యాపకులు ఆమెను అభినందించారు.

## సేవాసంస్థ ఆధ్వర్యంలో వృద్ధాశ్రమానికి నిత్యావసర సరుకులు, అంగన్వాడి పిల్లలకు కుర్చీలు పంపిణి




**తూర్పుగోదావరి జిల్లా అంకుశం న్యూస్ రిపోర్టర్ ఏప్రియల్ 30:** కర్రి కుమారి జ్ఞాపకార్థం వారి భర్త శ్రీనివాసరెడ్డి కుమారులు అరవింద్ రెడ్డి, లత,శ్రీకాంత్ రెడ్డి సహకారంతో రైజింగ్ హ్యాండ్స్ ఫర్ హెూప్ స్వచ్ఛంద సేవా సంస్థ ఆధ్వర్యంలో అనపర్తి శేషగిరిరావు పేట అంగన్వాడి లో ఉన్న చిన్న పిల్లలకు సౌకర్యార్థం 12 కుర్చీలు ఇవ్వడం జరిగింది. శ్రీ తెతలి రామిరెడ్డి మంగయమ్మ మహిళా వృద్ధాశ్రమంలో వృద్ధుల సౌకర్యార్థం 25 కేజీలా బియ్యం, రస్కు, బిస్కెట్స్, నిత్యవసర సరుకులు, పంపిణీ చేయడం జరిగింది. ఈ కార్యక్రమం లో డాక్టర్ నల్లమిల్లి ఆది రెడ్డి, చేవలి శ్రీనివాస్, మరియు అంగన్వాడి సూపర్వైజర్ పడాల సంతోషి , సిబ్బంది, పి. కుమారి, తదితరులు పలుగున్నారు

## అనపర్తి మండల ప్రజా పరిషత్ సర్వ సభ్య సమావేశంలో పాల్గొన్న ఎమ్మెల్యే నల్లమిల్లి




**తూర్పుగోదావరి జిల్లా అంకుశం న్యూస్ రిపోర్టర్ ఏప్రియల్ 30:** అనపర్తి మండలం అనపర్తి ఎంపీడీఓ కార్యాలయంలో మండల ప్రజా పరిషత్ సర్వ సభ్య సమావేశంలో పాల్గొన్ని, అధికారులతో మండలంలోని పలు సమస్యలపై చర్చించి పరిష్కరించే దిశగా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించిన అనపర్తి శాసనసభ్యులు నల్లమిల్లి రామకృష్ణారెడ్డి. ఈ సమావేశంలో అధికారులు, ఎంపీటీసీలు, సర్పంచులు, ముఖ్య నాయకులు పాల్గోన్నారు.

# పి యం విశ్వకర్మ యోజన వై విస్తృతంగా అవగాహన కల్పించాలి

- సింగల్ డిస్క్ పోర్టల్ లో ఎలాంటివి పెండింగ్ ఉండకూడదు
- జిల్లా కలెక్టర్ టి.ఎస్.చేతన్




**అంకుశం ప్రతినిధి పుట్టపర్తి , ఏప్రిల్ 30:** శ్రీ సత్య సాయిజిల్లాలో పరిశ్రమల స్థాపన ద్వారా ఆర్థిక ప్రగతి సాధ్యమని జిల్లా కలెక్టర్ టి.ఎస్.చేతన్ స్పష్టం చేశారు. బుధవారం కలెక్టరేట్ లోని పి జి ఆర్ ఎస్ సమావేశ మందిరంలో జిల్లా పరిశ్రమలు మరియు ఎగుమతి ప్రోత్సాహక కమిటీ ( డి ఐ ఈ పి సి ) సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా తొలుత జిల్లా పరిశ్రమల శాఖ పనితీరుపై సమీక్షించారు. అనంతరం జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో పారిశ్రామిక రంగాన్ని పటిష్టం చేసి.. మరింత విస్తృత పరిచేందుకు అన్ని అనుబంధ శాఖలు సమన్వయంతో జిల్లా ఆర్థిక ప్రగతికి ఆయువు పట్టు ఆయన పారిశ్రామిక రంగాన్ని.. మరింత అభివృద్ధిపథంలోక తీసుకురావాలని సూచించారు. ?పెండింగ్లో ఉన్న అన్నిదరఖాస్తులను నిర్ణీత సమయంలోపు పరిష్కరించాలని తెలిపారు , సింగిల్ డెస్క్ పోర్టల్ క్లియరెన్స్ సమీక్ష 21 దరఖాస్తులు పెండింగ్లో ఉన్నాయి. APIIC 1, దరఖాస్తులు పెండింగ్లో ఉన్నాయి. APPCB 18 దరఖాస్తులు ముందుకు పంపబడ్డాయి మరియు ఒక దరఖాస్తు డిపార్ట్మెంట్ ఆఫ్ ఫ్యాక్టరీస్, డిపార్ట్మెంట్ ఆఫ్ ఫైర్ సర్వీస్ 1 పెండింగ్లో ఉన్నాయి. MSME యొక్క 20 క్లెయిమ్లకు పారిశ్రామిక ప్రోత్సాహకాల మంజూరు పెండింగ్లో ఉంది. పెండింగ్లో ఉన్న అన్ని అప్లికేషన్లను త్వరితగతిన పరిష్కరించాలని అధికారులు ఆదేశించారు. PM విశ్వకర్మ యోజన పథకం కింద పట్టణ స్థాయిలో స్థాయిలో విస్తృతంగా అవగాహన కార్యక్రమాలు నిర్వహించి అభ్యర్థుల నుండిదరఖాస్తులు.. స్వీకరించాలని తెలిపారు. ఈ కార్యక్రమం అమలపై, గ్రామ వార్డు సచివాలయాల నోడల్ అధికారి ప్రత్యేక చర్యలు చేపట్టాలని తెలిపారు. ఈ సమావేశంలో జిల్లా పరిశ్రమల శాఖ జనరల్ మేనేజర్ నాగరాజు, ఏపీఐసీసీ జోనల్ మేనేజర్ సోనీ సహాని, డిపిఓ సమంత, ఎల్ డి ఎం రమణ కుమార్, కర్మ గారాల శాఖ అధికారి కే కృష్ణమూర్తి, జిల్లా ఫైర్ ఆఫీసర్ హేమంత రెడ్డి, డిక్కీ ప్రతినిధి వెంకటరమణ, ఇతర అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## విభిన్నప్రతిభావంతులైన విద్యార్థులకు 18-20 లక్షల రూపాయల విలువ కలిగిన ఉపకరణాలు అందించిన ఎమ్మెల్యే నల్లమిల్లి



**తూర్పుగోదావరి జిల్లా అంకుశం న్యూస్ రిపోర్టర్ ఏప్రియల్ 30:** అనపర్తి నియోజకవర్గం బిక్కవోలు మండలం బలభద్రపురం జడ్పీ హైస్కూల్ లో అనపర్తి, బిక్కవోలు, రంగంపేట మండలాల సంబంధించిన పాఠశాల విద్యా-సమగ్ర శిక్ష ఆధ్వర్యంలో భవిత సెంటర్స్ ద్వారా 36 మంది విభిన్న ప్రతిభావంతులైన విద్యార్థులకు 18-20 లక్షల రూపాయల విలువ కలిగిన ఉపకరణాలు అందించిన అనపర్తి శాసనసభ్యులు నల్లమిల్లి రామకృష్ణారెడ్డి. ఈ కార్యక్రమంలో అనపర్తి, బిక్కవోలు, రంగంపేట మండలాల, బలభద్రపురం గ్రామ కూటమి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.